
'ఆటా' కథల పోటీల్లో ఎంపికైన కథ



# అప్రవాహం

-శ్రీవిరించి

చెవులకు పోగులు. ఆ పోగులకు తెల్లటి ఒంటి రాయి. సూర్యకాంతి దానిమీద పడినప్పుడు వజ్రంలా మెరుస్తూ ఆ నిగనిగతో చూచేవాళ్ల కళ్లకు మిరిమిట్లు తీసుకువస్తూ వుంటుంది. నొసట సన్నగా శ్రీచూర్ణం బొట్టు నిలువుగా పెట్టుకుంటాడు. కళ్లల్లోంచి జ్ఞాన ప్రసారం నిరంతరం స్రవిస్తున్నట్లే వుంటుంది. కాస్సేపు చంద్రముఖం లాగ, మరి కాస్సేపు మామిడి పండు లాగ అనిపించే ముఖం. పుస్తకాల్లో చదివి, ఊహల్లో రూపకల్పన చేసుకునే బ్రహ్మ తేజస్సు ఉట్టిపడుతూ వుంటుంది ఆ ముఖంలో- అనుకుంది కమలనయన. అవును మరి! రూపకల్పన చేసుకుని ఆ ఊహల్లో ఊగిసలాడుతూ యెంత దూరమయినా పోవడం తెలుసుగాని, నిజానికి బ్రహ్మ తేజస్సు అంటే ఎలా వుంటుందో ఎవరికయినా తెలుసునా?

జె.యన్.యూలో ఎం.ఏ. చదవటానికి వచ్చిన కమలనయనకు ఎవరో స్నేహితురాలు అతన్ని దూరంనుంచి చూపించింది. 'అతనే విష్ణుకీర్తి. మనకు సీనియర్. సౌత్ ఏషియా స్టడీస్‌లో స్పెషలిస్టు. గోల్డ్ మెడల్ అతనికేనని అందరూ యిప్పటినుంచే చెప్పుకుంటారు!'

కమలనయన 'నాకు పరిచయం చేయవా?' అంది.

'ఇప్పటినుంచే తొందర ఎందుకు? సంవత్సరం అంతా ముందే వుందిగా. అయినా నీకు పరిచయం చేసేపాటి పరిచయం అతనితో నాకే లేదు. గిరజాల జుట్టంటే నాకంత యిష్టం లేదు. నువ్వు అడిగావని చూపించాను, అంతే-' అంది ఆ స్నేహితురాలు.

అప్పుడు గమనించింది కమలనయన, అతనికి గిరజాల జుట్టు వున్నట్లు. ముందుకు క్రాఫ్ లాగానే నల్లగా నిగనిగ మెరుస్తూ వుంటుంది. వెనక మాత్రం మెడ మీదికి మరో అంగుళం దిగుతూ వంక తిరుగుతూ పైకి లేస్తాయి జుట్టు కొసలు. వెనుక నుంచి చూసే అందం వేరు. అతి 'మోడరన్ సబ్జెక్ట్' డీల్ చేస్తున్న పాత కాలపు మనిషిలా అతన్ని చెప్పుకోవడం తరువాత తరువాత విన్నది కమలనయన. చదువు, చదువుకు తప్ప సన్నిహితం కాని తతిమ్మా విషయాలు మటుకే మాట్లాడాలి కనుక ఎవరూ అతనితో ఎక్కువగా కలిసి తిరగరు.

సంవత్సరం అంతా అలా దూరంనుంచే గమనిస్తూ వుండింది. రెండో సంవత్సరంలో చేరి నెల రోజుల పాఠాలు కూడా అయిపోయినాక, మరో స్నేహితురాలు సూచన చేసింది. 'విష్ణుకీర్తిని పరిచయం చేసుకుని అతని నోట్సులు సంపాదించుకో. గోల్డ్‌మెడల్ కాకపోయినా డిస్టింక్షన్ అయినా కొట్టేస్తావు. నీ సబ్జెక్ట్‌కు చాల దగ్గర. అతని పరిశీలన విధానం పట్టుకోగలిగితే నీ అంతట నువ్వే ఆసియా అంతా జయించి అమెరికాలో జండా పాతి రావచ్చు-'

సబ్జెక్ట్ బాగా కరతలామలకం చేసుకోవాలంటే, ఎన్నయినా పుస్తకాలు చదవాలి. అన్నిటినీ రంగరించి తయారు చేసుకున్న నోట్సులు దొరికితే అంతకన్నా యింకేం కావాలి. తప్పకుండా ప్రయత్నం చేస్తాను- అనుకుంది కమలనయన.

విష్ణుకీర్తి రెసెర్చ్ స్కాలర్‌గా నమోదు అయి, ప్రొఫెసరుకు 'అనుంగు శిష్యుడు'గా ఎప్పుడూ ఆయన సరసనే వుంటాడు. తతిమ్మా సమయంలో గదిలో పుస్తకాల మధ్య కూరుకుపోయి మరేదో ప్రపంచంలో వుండిపోతాడు. హాస్టల్‌కు వెళ్లే దారిలోనో, భోజనాల సమయంలోనో పట్టుకోవడమే మంచిదని అనిపించింది ఆమెకు.

నమస్కారం చేసినప్పుడు కళ్లతోనే నవ్వి 'యేమిటి?'అన్నట్లు చూచాడు. కమల నయన తన ప్రవర చెప్పుకుంది. ఫలాన విషయంలో మీ నోట్స్... అని యింకా జంకుతో వాక్యం పూర్తి చేయకముందే 'దానికేం భాగ్యం? సాయంత్రం యిస్తాను. జాగ్రత్తగా చదివి, కాగితాలు యేమీ చింపకుండా నాకు తిరిగి యిచ్చేస్తానని భరోసా యిస్తే చాలు! ఇలా ఎంతమంది దగ్గర పుస్తకాలు అడిగి తీసుకుని నేను యివన్నీ పోగుచేశాననుకున్నారు!'' అన్నాడు.

కమలనయన 'అమ్మయ్య' అనుకుంది. అనుకున్నంత కష్టంకాదు. అడుగు ముందుకువేస్తే అవలీలగా అన్నీ చేతికి అందుతాయి. సాయంత్రం ఎక్కడ కలుసుకోవాలో తెలుసుకుని థాంక్స్ చెప్పి సెలవు తీసుకుంది.

మాటల్లో అతనంత చమత్కారి మరెవరూ వుండరనటానికి కావలసిన దాఖలాలన్నీ కమలనయన ఆ సాయంత్రమే సంపాదించుకుంది.

తీరా చూస్తే- యిద్దరూ ఒకే రాష్ట్రానికి చెందిన వాళ్లు మటుకే కాదు, ఒకే జిల్లాలో ఒకే మండల వాసులు!

ఒకరి సంగతులు మరొకళ్లు సూచనగా తెలుసుకోవటానికి కూడా చాల సమయమే పట్టింది. ప్రాంతీయత, అభిమాన దురభిమానాల నుంచి కడుదూరంగా వుండాలని అతని అభిప్రాయం -అని చెప్పాడు.

'అయినా మనం చేస్తున్నవి ''ఒక ప్రాంతీయ పరిశోధనలే-!'' అయినా వాటికి విస్తృతి తీసుకురావడం అవసరం!'అని కళ్లు విశాలం చేశాడు.

ఆరు నెలల్లో వాళ్ల పరిచయం సుస్థిరం అయింది.

ఆమె యేం అడిగినా విడమరచి చెప్పడంలో అతను యేమీ అశ్రద్ధ చూపడం లేదు. పైగా ఆమె శ్రద్ధకు ఆసక్తికి అతని ఉత్సాహం నూరింతలు అవుతోంది. జ్ఞానాన్ని మరేదో సాధించటానికి కాకుండా, జ్ఞానంకోసమే సంపాదించే వాళ్లంటే తనకెంతో యిష్టం అన్నాడు. ఆ మాటలు ఆమెకు పూర్తిగా అర్థంకాకపోయినా, వాటిలో ఎంతో వివేకం వున్నదని గుర్తించినట్లుగా తన డైరీలో తిరగరాసుకుంది.

'నిన్న లైబ్రరీలో యీ పుస్తకం కనిపించినప్పుడు, వెంటనే నీవే గుర్తు వచ్చావు. నయనా! నీ కోసం తీసుకువచ్చాను. చదివి దీంట్లో సారాంశం యేమిటో నాకు చెప్పడం మటుకు మరిచిపోకేం-' అన్నాడు ఆమెకు సన్నటి నూటపాతిక పేజీల పుస్తకం అందిస్తూ.

'అలాగే' అంది కమలనయన.

అతనిప్పుడు ఆమెను 'నయనా' అనే పిలుస్తున్నాడు. కమల అనడం లేదు. 'ఎందుకు అలా?' అని అడిగితే 'కమలలో కష్టాలు దాక్కుని వుంటాయని సంప్రదాయం. నయనం అయితే సూక్ష్మంగా అన్నిటినీ చూస్తుంది, తెలుసుకుంటుంది. నీకు యిష్టం లేకపోతే చెప్పు,' అన్నాడు.

తాను 'కష్ట కమల!' అని అతని ఊహకు ఎలా అందిందా అని ఆశ్చర్యపడింది కమలనయన.

ఆర్థిక వసతి అంతగా లేక, చదువు మీద అనురక్తి చంపుకోలేక- తల్లికీ తండ్రికీ దూరం అయి, యిక్కడ 'స్మృతిశ్రీ'లో హాస్టల్‌లో వుంటూ పుస్తకాల పంక్తుల మధ్య జీవించడం అలవాటు అయిపోయింది- ఆమెకు.

'ఎందుకు నాన్నా, యింత శ్రమ మీకు? ఉన్న అవకాశంలోనే ముడుచుకు కూర్చుంటే సరిపోదా? నాకీ పై చదువులన్నీ ఎందుకు?' అని అడుగుతుంది తండ్రిని- సెలవులకు యింటికి వెళ్లినప్పుడల్లా.

'అలా ఒక్కనాటికే అనుకోకమ్మా. అవకాశాలు మనం విస్తరించుకున్నకొద్దీ ఆకాశంలా విశాలం అవుతాయి. ఈ సంగతి తెలియకే, నేను యెక్కువ చదువుకోలేకపోయాను నా రోజుల్లో. నా బలహీనత నీకు రాకూడదు. అభిరుచి వున్నంత వరకూ చదువు. అక్కర్లేదనుకుంటే ఆపైన చూద్దాం-' అని ఆయన దాపరికం లేకుండా చెప్పడం ఎప్పుడూ కమలనయన చెవులలో నిలిచి వినిపిస్తూ వుంటుంది.

అయిదేళ్లు ఎంతలో అయిపోతాయి!

కళ్లు మూసి తెరిచే లోపల నా కమలనయన డాక్టరేట్ పొంది, పోస్ట్ డాక్టొరల్ స్టడీస్‌లో కూడా క్షణం తీరిక లేకుండా వుండాలి! - నాకెలాగూ డబ్బు లేదు. నా ఆర్తిని గమనించి సహాయం చేస్తానన్న శిష్యుడిని కాదనడం ఎందుకు? ఎవరికి ఎంత ఋణమో!-- యివీ ఆయన ఆలోచనలు.

ఆయనకో శిష్యుడున్నాడు. బి.ఏ.తో చదువు ఆపేశాడు. కుటుంబ వ్యాపారంలో యాజమాన్య పాత్ర తీసుకున్నాడు. నైపుణ్యం అంతా అక్కడ చూపించి నాలుగుచేతులా సంపాదిస్తున్నాడు. ప్రిన్సిపల్ గారు తనంటే అభిమానంగా వుంటారు. వారి అమ్మాయి తెలివయినదే కాదు, చురుకయినది కూడా. ఆ అమ్మాయితో నాకు జీవితానుబంధం యేర్పడితే లక్ష్మిని, సరస్వతిని- యిద్దరినీ యింటిలో కట్టివేసుకున్నట్లే గదా! మూగ అభిమానం కాకుండా యీ ఆలోచనలు ప్రిన్సిపల్‌గారితో పంచుకున్నాడు కూడా.

యోగ్యుడు, చిన్నతనంనుంచి తెలిసినవాడు. అమ్మాయి అంటే అభిమానం వున్నవాడు. ఇంతకంటె యింకేం కావాలి? - అనుకున్నాడు ఆయన, ప్రిన్సిపల్- కమలనయన తండ్రి.

'కమలనయన ఢిల్లీ ఖర్చంతా నాది' అన్నాడు అతను, శిష్యుడు.

అమ్మాయికి తెలియకుండా యిదంతా దాచడం అనవసరం అనిపించింది తండ్రికి.

'నీకూ యిష్టమే కదూ!' అంటూ ప్రీవియస్ అయిపోయి సెలవులకు యింటికి వచ్చినప్పుడు 'నిశ్చితార్థం' జరిపించేశారు- అల్లుడి కోరిక మేరకు.

అవుననుకుంటే మనసుకు తృప్తి. మనమేం చేయబోతున్నామో మనకు ముందుగా తెలిసి వుండడం అవసరం.

కమలనయన కొత్త పరిస్థితులకు అలవాటుపడిపోతోంది. చదువులో అలసట లేని శ్రద్ధ చూపించటానికి అవకాశం దొరికింది. ఏ క్షణమూ నిరాశ నిస్పృహ కుంగతీయనక్కర్లేదు. 'నిశ్చితార్థంలో వరులు. నిపుణమతులు-' అని భర్తృహరిని గుర్తుకు తెచ్చుకుంది. తన జీవితాన్ని జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్న తండ్రికి మనసులోనే శతకోటి వందనాలు చెప్పుకుంది.

విష్ణు కీర్తితాలు పరిచయం చేసుకునే నాటికే యిదంతా జరిగిపోయింది. తనను గురించి అన్ని వివరాలు చెప్పాననుకుంది గాని, నిశ్చితార్థం జరిగిపోయిందనీ- కుటుంబ జీవనం తనకు వడ్డించిన విస్తరిగా తయారయే వున్నదనీ మటుకు చెప్పలేదు. అదేం- చదువుకు సంబంధించిన సంగతి కాదు. పైగా సిగ్గు. విష్ణుకీర్తి ముఖం చూస్తుంటే యిలాంటి ప్రస్తావనలు తీసుకు రాబుద్ధికాదు.


* * *

ప్రొఫెసర్ యిచ్చిన ప్రోత్సాహంతో కొండ ఎక్కినంత బలం వచ్చింది విష్ణుకీర్తికి. స్కాలర్‌షిప్ కాగితాలు, మొదటి చెక్కు అతని చేతికి అందిస్తూ 'ఇక అయిదు సంవత్సరాలపాటు నీకు యేమీ ఢోకాలేదు. పూజలు పునస్కారాలు చేసుకుంటూ బతుకుతున్న తండ్రి మీద ఎంతకని డబ్బుకోసం ఆధారపడడం అనే దిగులు లేదు యీ రోజునుండి. తిన్నగా కాలక్షేపం చేసే, ఆయనకే కొంత యిచ్చి ఋణం తీర్చుకోగలుగుతావు కూడా. నీలాగ శ్రద్ధగా చదువుకునే వాళ్లకు, భగవంతుడు ఎప్పుడూ యేదో దారి చూపుతాడు-' అన్నాడు ఆయన.

ఆ ఆదివారం కమలనయనను కలుసుకున్నప్పుడు తన లోని నూతనోత్సాహాన్ని దాచుకోవడం కష్టం అయిపోయింది. అంతవరకు, తన ఆర్థిక స్థితిగతులు ఆమెకు చెప్పలేదు. దిన దిన గండంగా రోజులు వెళ్లదీస్తున్న సంగతి, ఆగర్భ శ్రీమంతురాలుగా కనిపిస్తున్న ఆమె ముందు వెళ్లబెట్టి తేలిక పడడం దేనికి? 'కొంచెముండుటేమి కొదువ గాదు... కొండ అద్దమందు కొంచెమై వుండదా?' అని వేమనను గుర్తుతెచ్చుకుంటూ వుండేవాడు.

'నయనా! నా జీవితానికో "డయాగ్రమ్" తయారుచేసుకున్నాను. దాన్ని ఒక ఫ్రేమ్‌లో బిగించుకున్నాను కూడా. ఆ ఫ్రేమ్ మనస్సో, హృదయమో నాకు తెలియదు.' అన్నాడు.

శనివారం సాయంత్రం జరిగిన సెమినార్లో అతని 'పేపర్'ను ప్రశంసించటానికి సిద్ధమై వచ్చింది నయన. అయినా ప్రొఫెసర్లు యిప్పటికే ఎంతగానో మెచ్చుకున్న పేపర్ మీద తాను కొత్తగా చెప్పగలిగేది యేమివుంటుంది. ఆరాధనతో అతని ముఖంలోకి చూస్తూ ఆ 'తేజస్సు'ను అందినంతవరకు జుర్రుకోడమే మార్గం!



'కాదు- ఇది చరిత్రే. జీవిత సారాన్ని నిష్కర్షగా తెలియచెప్పే నాగరికతల చరిత్ర. అందులోనూ మన సౌత్-సౌత్‌లో యే రాయిని కదిలించినా, దుమ్ము కణాన్ని విదిలించినా యీ సంగతే చెబుతుంది...'

అతని సహనాన్ని పరీక్షించడం అప్పుడప్పుడూ ఆమెకు సరదా.

ఐస్‌క్రీమ్ కప్పులు రెండూ 'డస్ట్‌బిన్'లో భద్రంగా పడేసి గార్డెన్ ఛెయిర్‌లో తిరిగి కూర్చుంటూ 'నాకు అప్పుడప్పుడు అనిపిస్తూ వుంటుంది...' అని ఆగిపోయింది అతని ముఖం వంక చూస్తూ.

ఆ ముఖం యిప్పుడు చంద్ర బింబము, మామిడిపండు పోలిక కాకుండా చతురస్రంగా కనిపిస్తోంది. ఉత్సాహంతో బుగ్గలు లావయినట్లున్నాయి. ఉంగరాల క్రాఫింగ్ జుట్టు బుజాలమీదికి పాకుతోంది.

'ఏం అనిపిస్తూంటుంది?' అని అతను అడగాలని ఆమె కోరిక.

కాని అతను అడగడు. ఏమిటన్నట్లు ప్రశ్నార్థకంగా చూస్తాడు. ఆమె ముఖం అంతా పళ్ళ గుర్తులతో ముంచేస్తాడు. ఆ బాణాల తాకిడికి తట్టుకోవడం ఆమెకూ కష్టం అయిపోయి మళ్లీ పెదవి విప్పుతుంది.

'ఈ చరిత్ర- మానవ పురోగమన పరిశీలన- సంస్కృతుల ప్రభావం యివన్నీ పరిశీలిస్తూ కూర్చునేబదులు యేదయినా హాయిగా సంగీతమో, నృత్యమో నేర్చుకుని ఆ కళకు జీవితం అంతా అంకితం చేయడం సబబయిన పనికాదా?'

'చరిత్ర బరువయిన కళ మటుకే, "లలితం" కాదు- అంతవరకూ వప్పుకుంటాను. చరిత్రను ఇంగ్లీషులో HISTORY అంటారు గదా, మీరు ఫెమినిస్ట్ అయితే HERSTORYఅన్న అభ్యంతరం లేదు. అందులో అన్నీ సమన్వయం అయిపోవడం లేదూ HIS/HER-STORY అనుకున్నప్పుడు? లలితనూ, సరళనూ- బరువా గురువా అనే ప్రశ్న అనుషంగికం అయిపోతుంది. ఒక శాఖ గొప్పదీ, మరోటి తక్కువదీ అనుకోవడం కంటె- అన్నీ కలిసికట్టుగా వున్నప్పుడే "సమగ్రత", శిఖరాగ్ర దర్శనం జరుగుతుందనుకోవచ్చు గదూ!" అన్నాడు అతను అతి గంభీరంగా ధ్వనిస్తూ.

సాంఘిక శాస్త్రాలన్నీ ఒక దానితోఒకటి ఎలా పెనవేసుకున్నాయో చిన్న తరగతులలోనే అనేక వ్యాసాలు, సాక్ష్యాల ఆధారంతో చెప్తున్న పుస్తకాలు, ఆ ప్రశ్నలకు జవాబులు రాయడానికి తాను పడిన యాతన అంతా గుర్తుకు వచ్చి కూర్చుంది ఆమెకు.

'సంగీతం పాడుతూనో, నృత్యం చేస్తూనో- నీ ముఖం ఎలా రూపొంది కనిపిస్తుందో నేను ఊహించగలను. తీవ్రంగా చదువుతున్నప్పుడూ, మాట్లాడుతున్నప్పుడు కూడా ముఖ భంగిమలు అలాగే రూపుదిద్దుకుంటాయి. "సుందర వదనారవిందం" యే వృత్తికయినా, వ్యావృత్తికయినా తప్పనిసరిగా అవసరం అయినదే-' అని అతను ముక్తాయింపు చేశాడు.

తన అందాన్ని అతను మెచ్చుకుంటున్నాడో, అసలు 'అందం యొక్క స్వరూపం' యెలా వుంటుందో చెబుతున్నాడో ఆమెకు కొన్ని క్షణాలు అసలు అర్థంకానే లేదు.

తన జీవిత 'డయాగ్రమ్'లో యీమె యెలా యిముడుతుందా అని అతను ఆలోచిస్తున్నాడు, తనకు పూర్తిగా తెలియకుండానే.

'మనసుకు సంబంధించిన కళలు, హృదయానికి చెందిన కళలు వేరువేరుగా వుంటాయా?' అని ఆమె సిద్ధాంతపరమైన ప్రశ్న ప్రారంభం చేసింది. కళలు వేరు, శాస్త్రాలు వేరు. అయినా కళాశాస్త్రం, శాస్త్ర కళ వుండనే వున్నాయి.

'మనిషి స్థితిలో- ఉనికిలో- మనస్సు, హృదయం అనేవి రెండు స్థాయిలు నయనా. మనసు విచ్చుకుంటే హృదయం అవుతుంది. ముకుళించుకుపోయిన హృదయం మొదట్లో మనస్సులాగ కనిపిస్తుంది. మనస్సు తనకు తాను- పరిణతి పొంది- అసలు లేకుండాపోయి, హృదయాన్ని తనలో నింపుకుంటుంది. మనస్సు అస్తిత్వం తాత్కాలికం అయిపోతుంది. హృదయం చరిత్రనంతటినీ తనలో నిక్షిప్తం చేసుకుంటుంది-' అన్నాడు అతను, కళ్లలోంచి కొత్త కాంతులు ప్రసరింపచేస్తూ. కాళ్లు పచ్చిక మీద అల్లలాడుతున్నాయి. చేతులు గాలిలో సంజ్ఞలుచేస్తూ భావాలకు వంత పలుకుతున్నాయి.

అతనలా కొత్త మనిషిలా కనిపిస్తున్నాడు నయనకు.

'కీర్తీ. వేదాంతం చెబుతున్నావా?' అనడిగింది.

తత్త్వ చర్చ చేస్తున్నప్పుడు పేరుతో పిలవడం ఆమె ఇటీవలే అభ్యాసం చేసుకుంది.

'కాదు- ఇది చరిత్రే. జీవిత సారాన్ని నిష్కర్షగా తెలియచెప్పే నాగరికతల చరిత్ర. అందులోనూ మన సౌత్-సౌత్‌లో యే రాయిని కదిలించినా, దుమ్ము కణాన్ని విదిలించినా యీ సంగతే చెబుతుంది...'

ఇతన్ని నేను ప్రేమిస్తున్నాను- అని రూఢి చేసుకుంది, కమలనయన అప్పుడు.

ప్రేమిస్తే యేం లాభం? పెళ్లి యింకొకరితో జరిగిపోవలసిందేగా!

చరిత్రలో గీతలు యిదివరకే పడిపోయాయి కదూ- అనుకుంది ఆమె మనస్సు హృదయంతాలు రహస్యంగా మాట్లాడుతూ.

'తిరగబడు. అలా చేయడం తేలికే. చిన్న గీత సరసన పెద్ద గీత గీసే అవకాశం అన్నివేళలా అందరికీ రాదు-'అని మనస్సు తొందర చేస్తోంది. తిరగబడడం తేలికే. కాని ఫలితాలు ఆలోచించుకోవాలిగా. నేలమీద యింకా వేర్లు దిగనే లేదు. గాలిలోనే ఊహలు కదలాడుతున్నాయి. 'ఉడ్-బి' మొన్ననే వుత్తరం వ్రాస్తూ, అవసరం అయినదాని కంటె వెయ్యి రూపాయలు ఎక్కువ పంపించడం గుర్తుకు వచ్చింది కమల నయనకు. *(మిగతా 19వ పేజీలో)*

సమ్మోహనాస్త్ర ప్రభావముతో మీరంతా సుషుప్తిలో ఉండడం వలన ఏమి జరిగిందో తెలుసుకోలేకపోయారు అని కుమారునికి ధనవతి జరిగిన వృత్తాంతమంతా చెప్పింది. అప్పటికి చండసింహుడు శాంతించాడు.

కాంచన దంష్ట్రుడు ముందు నడవగా నరవాహన దత్తుడు మందర దేవుని రాజధాని లోపలికి ప్రవేశించాడు. దాని పేరు విమలపురము. ఎత్తయిన బంగారపు ప్రాకారములతో సర్వాంగ సుందరముగా ఉన్న నగరములోనికి నరవాహన దత్తుడు ప్రవేశించి రాజమందిరమును ఆక్రమించాడు. ఇంతలో దూరముగా ఎవరో ఏడుస్తున్నట్లు శబ్దం వినపడింది. నరవాహన దత్తుడు అటు వైపు చూచేసరికి అక్కడ కొంతమంది వృద్ధ స్త్రీలు ఎలుగెత్తి ఏడుస్తున్నారు. వాళ్ళు నరవాహన దత్తుణ్ణి చూచి పరుగు పరుగున వచ్చారు. "స్వామీ! జరుగకూడని అన్యాయము జరిగిపోతున్నది. తాము జయించారన్న వార్త అంతఃపురమునకు చేరింది. దానితో రాణీవాసములోని జనము అంతఃపురమునకు నిప్పు పెట్టారు. అగ్నిలో దూకి సహగమనం చేయడానికై రాణీవాసములోని వారంతా సిద్ధమైనారు" అని వృద్ధ స్త్రీలు ఎలుగెత్తి చెప్పారు. ఆ మాటలు విని నరవాహన దత్తుడు పరుగు పరుగున అంతఃపురము వైపు వెళ్ళాడు. క్షణములో మంటలు ఆర్పివేసాడు. లోపలికెళ్ళి అంతఃపుర వనితలను కలుసుకున్నాడు. "సోదరీ మణులారా! మీకు వచ్చిన భయము ఏమి లేదు. యుద్ధరంగములో మందరదేవుడు ఓడిపోయినంత మాత్రాన మిమ్మల్ని ఎవరు చెరపట్ట బోవడంలేదు. పైగా మందర దేవుడు చనిపోలేదు. వానప్రస్థమునకు మాత్రమే వెళ్ళాడు. కాబట్టి మీరు సతిసహగమనం చేయవలసిన అవసరం లేదు. నేను మీ సోదరుణ్ణి. అందుకని మిమ్మల్ని స్వంత అక్కచెల్లెళ్ళ వలెనే గౌరవిస్తాను. మీరు నిర్భయముగా ఉండండి" అని వారికి ధైర్యము చెప్పి వారి శోకాన్ని తగ్గించాడు. ఆ తరువాత నరవాహన దత్తునికి విమలపురములో పట్టాభిషేకం జరిగింది. తనకు అత్యంత ప్రేమ పాత్రుడు విశ్వాస పాత్రుడు అయిన అమితగతికి ఉత్తర దిశా భాగములోని రాజన్యులందరిపైన అధికారమును సంక్రమింపజేసాడు. ఆ తరువాత వారము దినములు అక్కడే ఉండి రాచకార్యములన్ని చక్కబెట్టాడు. అప్పటికి సైన్యమంతా సంతృప్తిచెందింది. కాని నరవాహన దత్తుని మనస్సు మాత్రము శాంతింపలేదు. ఆయనకు మందర పర్వతము కూడా జయించాలి అనే కోరిక కలిగింది. ఆ విషయమై కార్యసిద్ధికి రూపకల్పన చేసుకుంటూ ఉండగా అక్కడికి నారద మహాముని వచ్చాడు. నరవాహన దత్తుడు నారద మునికి ఉచిత ఆసనమును ఇచ్చి గౌరవించాడు. అర్ఘ్యపాద్యములతో పూజించాడు. నారద మునీంద్రా! మీరు సకాలానికే వచ్చారు. నన్ను ఆశీర్వదించండి" అన్నాడు చక్రవర్తి. "కుమారా! శుభమస్తు! నీవిప్పుడు

మేరు పర్వతమును జయించాలనే కాంక్ష మంచిది కాదు. ఎందుకంటే ఇప్పటివరకూ నీవు జయించినవన్నీ కూడా విద్యాధర భూములు. కాని మేరు పర్వతము దేవభూమి దాని విజయముతో నీకేమి పని?



పరమ శివునితో సమానమైనావు. కైలాస పర్వతమునకు దక్షిణ ఉత్తర భాగములను రెండింటిని స్వాధీనము చేసుకున్నావు. నీకిక ఎట్టి లోపము లేదు. అయితే నేను దేవర్షిని కాబట్టి నీ మనస్సుతోని మాటను ఊహించగలిగాను. ఇప్పటివరకు పొందిన విజయములతో నీవు సంతృప్తుడవు కాలేదు. ఇప్పుడు ఉత్తర దిశావేదికను జయించిన తరువాత మేరుపర్వతం పైకి యుద్ధము చేయాలి అన్న కోరికతో ఉవ్విళ్ళూరుతున్నావు. నిజానికి రాజ్యకాంక్షకు తృప్తి ఎక్కడ? మేరు పర్వతమును జయించాలనే కాంక్ష మంచిది కాదు. ఎందుకంటే ఇప్పటివరకూ నీవు జయించినవన్నీ కూడా విద్యాధర భూములు. కాని మేరు పర్వతము దేవభూమి దాని విజయముతో నీకేమి పని? మందర దేవుడు వానప్రస్థానికి వెళ్ళిపోయాడు. ఆయన తండ్రి అకంపనుడు. ఆయన కూడా అరణ్యములో తపస్సు చేసుకుంటూ ఉన్నాడు. నీవు ఇక్కడి నుండి వెళ్ళి ఆయనను కలుసుకో! శుభము కలుగుతుంది" అని ఆశీర్వదించాడు నారద మహాముని. ఆ మాటలు విన్న విద్యాధర చక్రవర్తి అకంపనుని దర్శనార్థం అరణ్యమార్గం పట్టాడు. అలా వెళ్ళి వెళ్ళి బ్రహ్మ లోకముతో సమానంగా ఒక అరణ్యములో తపస్సు చేసుకుంటున్న అకంపనుని దర్శించాడు. బాగా పెరిగిన గడ్డముతో, మీసములతో, బ్రహ్మ తేజముతో అక్కడ అకంపనుడు కనబడ్డాడు. ఎత్తయిన చెట్టునకు పట్టి చుట్టుకుని ఉన్నట్లు ఉన్న అకంపనుడు ఎత్తయిన వృక్షము వలె కనబడ్డాడు. ఆయన చుట్టూ ఎందరో ఋషులు పరివేష్టించి ఉన్నారు. నరవాహన దత్తుడు వెళ్ళి వారికి నమస్కరించాడు. అప్పుడు అకంపనుడు విద్యాధర చక్రవర్తిని ఆశీర్వదించాడు. ఈ లోపల మందర దేవుడు కూడా అక్కడికి వచ్చాడు. ఆయన వెంట మందర దేవి కూడా ఉన్నది. అప్పుడు వృద్ధ మహర్షి ఈ విధంగా అన్నాడు.

"నాయనా! జరిగిందంతా నాకు తెలిసింది. నీకు విమలపురములో పట్టాభిషేకం అయిన మాట విని సంతోషించాను. ఇప్పుడు రెండు కార్యములు మిగిలి ఉన్నాయి. మొదటిది నా కుమార్తె మందరదేవిని వివాహము చేసుకోవటం, రెండవది ఋషభ పర్వతమునకు వెళ్ళి మహాభిషేకమును పొందటము. ఎందుకంటే ఋషభకుడు మొదలైన పూర్వ చక్రవర్తులంతా ఆ పర్వతము మీదనే మహాభిషేకమును పొందారు" అని చెప్పాడు అకంపనుడు. ఆ మాటలు విని నరవాహన దత్తుడు అకంపనుడికి నమస్కరించాడు. అక్కడే మందర దేవిని వివాహమాడాడు. ఆమె వెంట నలుగురు ఇష్టసఖులు ఉన్నారు. వారు కాంచన దంష్ట్రుని కుమార్తె కనకవతి, కాళజిహ్వుని కుమార్తె కళావతి, దీర్ఘ దంష్ట్రుని కుమార్తె శృతి, పాత్రరాజు కుమార్తె అంబరప్రభ. మందర దేవికి ఎవరు భర్తయో వారినే తామూ వివాహము చేసుకుంటామని లోగడ ఈ నలుగురు విద్యాధర కన్యలు నిర్ణయించుకున్నారు. ఆ కారణము చేత వారు నలుగురు కూడా అక్కడే నరవాహన దత్తునికి భార్యలయినారు. ఆ తరువాత విద్యాధర చక్రవర్తి అకంపనునికి నమస్కరించి శుభ ముహూర్తములో అక్కడినుండి వెనుదిరిగాడు. వరుసగా త్రిశీర్ష గుహా ఉత్తర ద్వారమును దాటి కాళరాత్రిని చేరాడు. అక్కడ ఆమెను పూజించి దక్షిణ ద్వారము నుండి బయటకు వచ్చాడు. ఆ తరువాత దేవమాయుని ఆతిథ్యము స్వీకరించి కైలాస పర్వతము వైపుకు వెళ్ళాడు. (ఇంకా వుంది)

---

(9వ పేజీ తరువాయి)

అయినా యితను -యీ విష్ణుకీర్తి నన్ను పెళ్ళిచేసుకుంటానని యింతవరకు ప్రపోజ్ చేయలేదు. నిశ్చితార్థం సంగతి యితనికి తెలియదుగాక తెలియదు. ఇతనికి యేమాత్రం అలాంటి ఆలోచన వున్నా యిప్పటికి బయటపెట్టేవాడే కదా, బయటపడేవాడే కదా... అని ఆలోచిస్తోంది కమల నయన.

కేవలం నన్నో జూనియర్ స్టూడెంట్‌గా చూస్తున్నాడు. చదువుమీద శ్రద్ధ వున్న మనిషిని గనుక కాస్త మన్నిస్తున్నట్లు కనిపిస్తున్నాడు. ఒక ప్రాంతం వాళ్ళం కనక తెలియకుండానే కొంత ఆపేక్ష మనసులో అట్టడుగు పొరల్లోవున్నా ఆశ్చర్యం లేదు- అనుకుంది ఆమె.

అతనినుంచి ప్రపోజల్ వచ్చేంతవరకూ, ఓపిక పట్టి అప్పటివరకూ ఊరటుగా వుండి నిశ్చితార్థం విడవకుండా వుండడమే బుద్ధికి లక్షణం. అయినా తన 'నిశ్చితార్థం' పోస్ట్ డాక్టరల్ స్టడీస్ కూడా పూర్తిచేసుకుని ఎకడమిక్‌గా ప్రొఫెషనల్‌గా రూపుకట్టుకోవడం కదా -అని గుర్తుచేసుకుంది.

* * *

విష్ణుకీర్తి తండ్రికి ఉత్తరం వ్రాశాడు.

శ్రీరంగ ధామేశ్వరిని తలుచుకుని ధైర్యం తెచ్చుకున్నాడు.

చదువును గురించి, క్వాలిఫికేషన్లు "ఎక్వయిర్" చేయడం గురించి యింక చింతలేదు. అంతా ప్లాన్ ప్రకారం జరిగిపోతుంది.

ఉత్తరం వ్రాస్తున్నప్పుడు కమల నయన గురించి ప్రస్తావించనా- అని ఒక క్షణం పస్తాయించాడు.

ఏం రాయాలి ఆమెను గురించి?

ఆమె అంగీకారం తీసుకోకుండా ఆమెను ఉత్తరాలలో యిరికించడం సబబా? అంగీకారం తీసుకోవటానికి, ముందు తన స్థితిగతులు- పూర్వాపరాలు సజావుగా రూపుకట్టుకోవాలి గదా!

అసలు ఆమెను ప్రేమిస్తున్న మాట నిజమేనా? పెళ్ళి చేసుకుందాం అని బలమైన సంకల్పం వుందా?

అనుమానం అనిపించింది విష్ణుకీర్తికి.

వన్-వే-ట్రాఫిక్ గూడా సరళంగా లేదు. జీబ్రా గీతలు అడుగడుక్కూ అడ్డం పడుతున్నాయి.

తను ఒప్పుకోవడంతో అయిపోతుందా?

ఈ ప్రతిపాదన తాను తీసుకువస్తే, తల్లిదండ్రులను క్షోభ పెట్టే మాట మాత్రం వాస్తవం. ఈ క్షోభకు అవసరము, సబబు-బేసబబులు మాట అవతల వుంచి దీనికి తట్టుకోలేక వాళ్ళు ఎలాంటి అఘాయిత్యం చేసినా తన చరిత్ర అంతా మలినం అయిపోతుంది. విష్ణుకీర్తికి చరిత్రను మలిన పరచడం యిష్టం లేదు.

తనది ఉన్నత వంశం అనే మాట తనకంత ముఖ్యంకాకపోవచ్చును. దాన్ని గురించి సమాలోచన చేసుకునే వాళ్ళ మాటలను తాను వ్యతిరేకించలేకపోవచ్చును.

కమలనయన కన్నుల్లో 'అపేక్ష' అతనికి స్పష్టంగా అర్థం అవుతూనే వుంది. ఆమె అపేక్షతో కథ పరిసమాప్తం అవుతుందా? ఆమెకు మాత్రం, తన మాదిరే, తలిదండ్రులు, వంశము, చరిత్ర- యిలాంటి గందరగోళాలన్నీ లేవూ? వీటన్నిటికీ తట్టుకుని ఆమె ధైర్యంగా నిలబడగలుగుతుందా? హాయిగా సాగిపోతున్న ప్రవాహాన్ని అలా పోనివ్వకుండా ఎందుకు అడ్డుకట్టలు వేయడం?

విష్ణుకీర్తి కళ్ళలో 'చేతనం' గడ్డకట్టింది. దాని ప్రవాహాన్ని నిరతిశయంగా ముందుకు పోనివ్వడం అతనికి చేతకావడంలేదు.

★